## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## తాటి చెట్టు పైన గుండె పోటుతో గీతా కార్మికుడు మృతి





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 24 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 22 జనవరి 2025





# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

**హైదరాబాద్/దావోస్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూని లీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమా వేశంలో సిఎం రేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది.

వివరాలు 2లో

# కుంభమేళాలో వివిఐపిల తాకిడి

- ఫిబ్రవరి 5న మోడీ రాక



**న్యూఢిల్లీ,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవంగా ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న 'మహాకుంభ్'కు కోట్లాదిగా భక్తులు తరలి వస్తున్నారు. జనవరి 13న ప్రారంభమై 45 రోజుల పాటు సాగే మహాకుంభ్ మేళాకు ప్రముఖుల సందడి కొనసాగుతోంది. ప్రధాన నరేంద్ర మోదీ ఫిబ్రవరి 5న తేదీన మహాకుంభమేళాలో పాల్గొంటారని సమాచారం. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జనవరి 27న, ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఫిబ్రవరి 1న హాజరుకానున్నారు.

వివరాలు 2లో

# జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా సంక్రమణ చట్టం రద్దు
- బాధ్యతలు చేపట్టిన ట్రంప్ కీలక నిర్ణయం



**వాషింగ్టన్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా గడ్డపై పుట్టినంత మాత్రాన ఇక అమెరికా పౌరులు కారు. వారి తల్లిదండ్రులు అమెరికన్లు అయితేనే వారు అమెరికన్లు అవుతారు. అక్కడికెళ్లి పిల్లలను కనేయడం ద్వారా వారిని ఆ దేశ పౌరులను చేసే చట్టానికి ట్రంప్ చెల్లుచీటీ పలికారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. అమెరికా రాజ్యాంగంలో 14వ

వివరాలు 2లో

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు..

# వంచన రాజ్యం

- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలు గురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ము మ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న

వివరాలు 2లో






# ఎన్‌కౌంటర్‌లో 27 మంది మృతి

- కొనసాగుతున్న కాల్పులు

# పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా...?

- ఇస్తున్న మాపైన విమర్శలు చేయడం దారుణం
- ఇలాంటి వారుని ప్రజలు నమ్మొద్దన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పదేళ్ల కాలంలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బిఆర్‌ఎస్ వాళ్లు ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుందని మంత్రి అన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు, వార్డు సభలు జరుగు తుండడంతో అక్కడికి వెళ్లి అధికారుల వద్దకు రేషన్ కార్డులు రానివారు కానీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో గ్రామ సభల్లోనే ఎంపిక చేయనున్నారని ఆయన తెలిపారు. ఎవరికైనా అర్హత ఉండి రానివారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు

వివరాలు 2లో



## బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ :

# కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ రెండు విడతలుగా విడుదల చేసిన సంకల్ప్ పాత్ర ఇటు ఢిల్లీకి, అటు దేశానికి ప్రమాదకరమని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హెచ్చరించారు. తాము ఉచిత

వివరాలు 2లో

# ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

- పక్కాగా తెలంగాణ భూ భారతి అమలు
- అధికారులతో సమీక్షలో సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్,21 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టంలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని సిఎస్ శాంతికుమారి అన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 పై మంగళవారం సచివాలయంలో వర్క్ షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్

వివరాలు 2లో

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

- కమిషన్ ముందు హాజరైన ఆర్థికశాఖ కార్యదర్శి రామకృష్ణారావు
- రుణాలు, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపుపై ప్రశ్నలు
- సుదీర్ఘంగా విచారించిన జస్టిస్ ఘోష్ కమిషన్

**హైదరాబాద్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. మంగళవారం రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అక్రమాలపై విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. సంక్రాంతి సెలవుల తర్వాత తిరిగి మంగళవారం నుంచి కమిషన్ విచారణను ప్రారంభించింది. దాదాపు గంటన్నర పాటు రామకృష్ణారావును కమిషన్ విచారించింది. దాదాపు 24 ప్రశ్నలను రామకృష్ణను కమిషన్ ఛైర్మన్ పిసి ఘోష్ అడిగారు.

వివరాలు 2లో



# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

- దిల్ రాజు, మైత్రీ మూవీ మేకర్స్ ఇళ్లు కార్యాలయాల్లో సోదాలు




**హైదరాబాద్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో మరోమారు ఐటి సోదాలు కలకలం రేపాయి. ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు ఇళ్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారుల సోదాలు

వివరాలు 2లో

# కుంభమేళాలో వీఐపీల తాకిడి

(మొదటి పేజీ తరువాయి)

షెడ్యూల్ ప్రకారం అమిత్‌షా మహాకుంభ్ మేళాలో పవిత్ర స్నానం, గంగా హారతిలో పాల్గొనడంతో పాటు అధికారులతో కూడా సమావేశమవుతారు. ఆయన పర్యటన సందర్భంగా సెక్యూరిటీ ఏజెన్సీలు కూడా నిఘా ఏర్పాట్లను మరింత విస్తృతం చేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఫిబ్రవరి 10న ప్రయాగ్‌రాజ్ వస్తారు. ఆమె సిటీలో జరిగే పలు కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహాకుంభమేళా ప్రాంతంలో మంగళవారం నాడు దట్టమైన పొగమంచు, చలిగాలులు ఉన్నప్పటికీ భక్తులు లెక్కచేయకుండా పవిత్ర స్నానాలు ఆచరించారు. రాబోయే రోజుల్లో కీలకమైన 4 'షాహీ స్నాన్'లు (పవిత్ర స్నానాలు) ఉండటంతో యాత్రికుల తాకిడి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి.

## జన్మతః అమెరికా పౌరసత్వం ఇక రాదు

(మొదటి పేజీ తరువాయి)

సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమించాల్సి ఉంటుంది. తాజాగా దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు' అని ట్రంప్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వం వలస విధానంపై తీసుకొనే చర్యలకు ఇది చిహ్నమని నిపుణులు చెబుతున్నారు. ఈసందర్భంగా అమెరికా మాత్రమే ఇలాంటి పౌరసత్వం అందిస్తోందని ట్రంప్ తప్పుగా వ్యాఖ్యానించారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 దేశాలు ఈ విధానంలోనే పౌరసత్వాన్ని అందజేస్తున్నాయి. అమెరికాలో అంతర్యుద్ధం తర్వాత 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ శరణార్థుల పిల్లలకు జన్మతః పౌరసత్వాన్ని అందిస్తోంది. ఈ విధానం దాదాపు శతాబ్దకాలంగా అమలులో ఉంది. అక్రమ చొరబాటుదారులకు పుట్టిన పిల్లలకూ, టూరిస్టు లేదా స్టూడెంట్ వీసాపై వచ్చిన వారికి అమెరికాలో కాన్పు కాగా పుట్టిన పిల్లలకూ నియమం వర్తిస్తుంది. కాగా, ఈ విధానాన్ని రద్దు చేసే ప్రయత్నానికి న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది.

## ఎన్‌కౌంటర్‌లో 27 మంది మృతి



**రాయపూర్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. దీంతో ఈ ప్రాంతం యుద్ధభూమిలా మారింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటి వరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. భీకర ఎన్‌కౌంటర్ కొనసాగుతుండటంతో రెండు రాష్ట్రాల సరిహద్దులోని అటవీప్రాంతం రణరంగంలా మారింది. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు భద్రతా బలగాలు గుర్తించాయి. మరికొంత మందికి తీవ్రగాయాలవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టులను చుట్టుముట్టిన కోబ్రా సైనికులు లొంగిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు ఏకే 47లతో మావోయిస్టులు పెద్ద ఎత్తున కాల్పులు జరుపుతున్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్ ముమ్మరం చేశాయి.

## బీజేపీ చాలా ప్రమాదకర పార్టీ : కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

విద్యను అందిస్తుంటే వాళ్లు అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత విద్యను నిలిపివేస్తారని అన్నారు. నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన తొలి సంకల్ప పాత్రలో మొహల్లా క్లినిక్‌లు ఆపేస్తామని ప్రకటించారని మంగళవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి అధికారం ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యను సైతం నిలిపివేస్తారని అన్నారు. అర్హులైన విద్యార్థులకు మాత్రమే ఉచిత విద్య ఇస్తామంటున్నారు. బీజేపీ చాలా ప్రమాదకరమైన పార్టీ. ఆ పార్టీకి ఓటు వేస్తే మీ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇక ఢిల్లీలో మీరు జీవనం సాగించలేరు" అని ఢిల్లీ ప్రజలకు కేజ్రీవాల్ హెచ్చరిక చేశారు. తాము 18 లక్షల మంది పేద విద్యార్థులకు ఢిల్లీలో ఉచిత విద్య అందిస్తున్నామని, బీజేపీ అధికారంలోకి వస్తే ఉచిత విద్య, వైద్య సహాయం, ఉచిత విద్యుత్ నిలిపివేస్తారని అన్నారు. ప్రభుత్వ సంస్థల్లో విద్యార్థులకు ఇచిత విద్య, ఆటోరిక్షా డ్రైవర్లు, డొమెస్టిక్ వర్కర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు, బీమా పథకం, ఆప్ హయాంలో జరిగిన అవినీతిపై సిట్ ఏర్పాటుకు మేనిఫెస్టో వాగ్దానం చేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 699 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఓటింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి. ఢిల్లీలో 15 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ 2015 అసెంబ్లీ ఎన్నికల్లో 67 సీట్లు, 2020 ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లకే పరిమితమైంది.

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

(మొదటి పేజీ తరువాయి)

దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడులపై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

# కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మహత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నారని ఆవేదన చెందారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగాన్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషించాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫున రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీకరించడంతో పాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంత మైన వ్యవసాయ భూ పరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నారు. మొత్తం 19 రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గౌరవనీయులైన గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన,సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్ షాప్‌కు హాజరయ్యారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదే

(మొదటి పేజీ తరువాయి)

రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ఆయనను ముందు ప్రశ్నలు ఉంచారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, లోన్స్, ప్రాజెక్టు డిజైనులు, బడ్జెట్ కేటాయింపు, వడ్డీల చెల్లింపులపై వంటి కీలక ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బ్జడెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.కార్పొరేషన్‌కు నిధులు ఎలా వచ్చాయని కమిషన్ ప్రశ్నించింది. బడ్జెట్ కేటాయింపులు, లోన్స్ ద్వారా నిధులు సమకూర్చినట్లు రామకృష్ణారావు సమాధానం ఇచ్చారు. కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారన్న కమిషన్ ప్రశ్నకు.. పరిశ్రమలకు, ఇతర అవసరాలకు నీళ్లు అమ్మి రెవెన్యూ జనరేట్ చేయడమే ప్రాజెక్ట్ లక్ష్యమని రామకృష్ణ చెప్పినట్లు సమాచారం. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా అని రామకృష్ణను కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. డిజైన్లను అప్రూవల్ చేసే సమయంలో నిబంధనలు పాటించలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీతో ఎప్పుడూ సమావేశం కాలేదని, కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు రామకృష్ణారావు చెప్పారు. ప్రాజెక్ట్ తొందరగా కట్టారు కానీ నిబంధనలు పాటించలేదని కమిషన్ అడిగింది. అలాగే అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు పాలసీస్ పెట్టారా అని కమిషన్ ప్రశ్నించగా.. దానికి రామకృష్ణారావు తెలియదని సమాధానం ఇచ్చారు. ప్రాజెక్టుకు సంబంధించిన ÷ల్స్ ప్రాపర్‌గా కేబినెట్ ముందుకు రాలేదని.. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదని కమిషన్ అడిగింది. నిబంధనలు పాటించకుండా విడుదల చేసిన నిధుల రికార్డులను రామకృష్ణారావుకు కమిషన్ చూపించింది. ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులను సరిగా మెయింటెయిన్ చేయలేదని కమిషన్ ప్రశ్నించగా.. ప్రాజెక్టు కోసం ప్రభుత్వం గ్యారెంటీతోనే కార్పొరేషన్ లోన్స్ తీసుకుందని రామకృష్ణ తెలిపారు. 2024- 25 ÷నాన్షియల్ ఇయర్లో రూ.7382 ప్రిన్సిపల్ అమౌంట్‌కు రూ.6519 కోట్ల వడ్డీ చెల్లించామని ఆయన వెల్లడించారు. 9 నుంచి 10.5 శాతం వడ్డీ చెల్లిస్తున్నామని కమిషన్‌కు రామకృష్ణా రావు తెలిపారు.

# పదేళ్లల్లో ఒక్కరేషన్ కార్డయినా ఇచ్చారా...?

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మంత్రి పొన్నం. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు .. వారు గత 10 సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారాఅని ఆయన ప్రశ్నించారు. రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 10 వేల రూపాయలను 12 వేలకు పెంచడం జరిగిందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. దేశంలోనే మొదటి సారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ ఆరోగ్య శ్రీ నీ 5-10 లక్షలకు పెంచుకున్నామని ఆయన తెలిపారు. రైతులకు 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామని, ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని, సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చాం.. గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేశామని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే అమలు చేస్తున్న పథకాల మాదిరి ఈనెల లోనే మరో 4 పథకాలు ప్రారంభం కానున్నాయని, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు వర్తిస్తాయన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. గ్రామాల్లో నేటి నుండి గ్రామ సభలు జరుగుతుండడంతో ఎవరికైనా అర్హత ఉండి రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇళ్లు లబ్దిదారుల ఉంటే అధికారులకు మీ పూర్తి సమాచారాన్ని ఇవ్వాలి అని, కింది స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల పై జరుగుతున్న తప్పుడు సమాచారం పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. వారికి కాంగ్రెస్ క్యాడర్ అండగా నిలబడాలన్నారు.

# చిత్ర నిర్మాతల ఇళ్లపై ఐటి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

కొనసాగుతున్నాయి. దీనితో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ కార్యాలయాలు, 'పుష్ప 2' చిత్రం నిర్మాత నవీన్ ఎర్నేని నివాసంలో సోదాలు జరుగుతున్నాయి. ఏకకాలంలో 8 చోట్ల 55 బృందాలతో తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో దిల్ రాజు ఇళ్లతో పాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి నివాసాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. దిల్ రాజు సతీమణి వైగారెడ్డిని కారులో తీసుకెళ్లారు. బ్యాంక్ లాకర్లను పరిశీలించి అనంతరం ఇంటికి తీసుకువచ్చారు. వ్యాపార భాగస్వాముల నివాసాల్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివిధ పత్రాలను అధికారులు పరిశీలిస్తున్నారు. బ్యాంక్ లాకర్లు ఓపెన్ చేయడానికి ఆదాయపుపన్ను అధికారులు తనను తీసుకెళ్లినట్లు దిల్ రాజ్ భార్య తెలిపారు. 'ఉదయం నుంచి ఐటీ శాఖ అధికారులు సోదాలు చేస్తున్నారు. సినిమాలకు సంబంధించి తనిఖీలు చేస్తున్నారు. ఇవి సాధారణంగా జరిగే సోదాలు మాత్రమే. ఐటీ శాఖ అధికారులు బ్యాంకు వివరాలు కావాలని అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం' అని ఆమె తెలిపారు. హైదరాబాద్ లో తెల్లవారుజాము నుండి ఐటి అధికారులు దాడులు నిర్వహించారు. మొత్తం 200 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్టు సమాచారం. ఇటీవల సంక్రాంతికి విడుదలైన రెండు స్టార్ హీరోల సినిమాలు నిర్మించిన సినీ నిర్మాత నివాసంతో పాటు, ఆఫీసు, కుటుంబసభ్యుల ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రముఖ ఆ నిర్మాత సోదరుడు, కుమార్తె నివాసంలో కూడా ఐటీ సోదాలు చేస్తున్నారు. మరోవైపు గతేడాది చివర్లో పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ అయి ఇండియా బిగ్గెస్ట్ హిట్ సాధించిన చిత్ర నిర్మాత ఆఫీసుల్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. ఆ చిత్ర నిర్మాణ సంస్థల్లో కీలకమైన ముగ్గురు ఇళ్లలోను ఐటి అధికారులు ఈ తెల్లవారు జామున నుండి సోదాలు చేస్తున్నారు. చిత్ర నిర్మాణానికి చెందిన లావాదేవీలు, కలెక్షన్స్ తదితర వివరాలపై అరా తెస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఇద్దరి నిర్మాతలతో పాటు టాలీవుడ్ కు చెందిన ప్రముఖ మ్యూజిక్ లేబుల్ కంపెనీకి చేసిన అధినేత ఇంట్లో అలాగే ఆఫీసులో రైడ్స్ జరుగుతున్నట్టు తెలుస్తోంది. సుమారు మూడు గంటల నుండి ఈ రైడ్స్ జరుగుతున్నట్టు సమాచారం.

# ప్రజావాణికి మొత్తం 5736 దరఖాస్తులు రాక

**హైదరాబాద్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 132, విద్యుత్ శాఖ కు సంబంధించి 131, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు







**హనుమకొండ, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట టౌన్, మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యానికి గురైన వారు సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) 41 చెక్కులు సుమారు రూ. 14లక్షల 90వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. పేదలను అభివృద్ధి చేయడమే మన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికలో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 నెంబర్ కి ఫోన్ చేసి సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రైతు ఆత్మీయ భరోసా లాంటి పథకాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే నా దృష్టికి తీసుకొని రండి తక్షణమే చట్టరీత్యా వారి పైన చర్యలు తీసుకుంటానని బహిరంగంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, రవీందర్, శ్రీలత, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ టౌన్ అధ్యక్షుడు మైస సురేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్ మండల మహిళా అధ్యక్షురాలు , ఏఎంసీ డైరెక్టర్ కర్ర మాలతి - శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కిమా నాయక్, శ్రీపాద సతీష్, యాదగిరి, మహిళ నాయకురాలు తీగల సునీత, తారాభాయి, మరియు వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

**పరకాల, జనవరి 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, తెలంగాణ ఉద్యోగులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు (బుధవారం) మ.03.00 గం. ల నుండి 04.00 గం. ల వరకు "డయల్ యువర్ డిపో మేనేజర్" కార్యక్రమం నిర్వహించనున్నట్లు, కావున ప్రజలు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థులు సెల్: 9666919190 కు డయల్ చేసి RTC అభివృద్ధికి తమ యొక్క అమూల్యమైన సలహాలు, సూచనలు అందచేసి సహకరించగలరని పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాలు: డాక్టర్ పి శ్రీ ప్రియ



**వెల్గటూర్, జనవరి 21 (పిసి డబ్ల్యు న్యూస్ ప్రతినిధి):** జగి త్యాల జిల్లా వెల్గటూర్ మండల పరిధిలోని వారం రోజున పైడిపల్లి గ్రామంలో, ఈనెల 23వ తేదీన రాంనూర్ గ్రామ ంలో, 24వ తేదీన కిషన్రావు పేట గ్రామములో ఉచిత పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు వెల్గటూర్ వైశ్య వైద్యాధికారి డాక్టర్ పి శ్రీప్రియ ఈ అవకా శాన్ని గ్రామాలలోని రైతులు, పువ్వులు ఉన్న అందరూ ఉపయో గించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆల్ ఇన్ వన్ పుస్తకాలు పంపిణి చేసిన జి.కె.ఎల్ ఫౌండేషన్





**బయ్యారం, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని (బాలికల) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గుగులోతు కౌసల్య- లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చొరవతో "ఆల్ ఇన్ వన్" పుస్తకాలను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా లక్ష్మణ్ నాయక్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నెల్లికుదురు మండలం రత్తిరాం తండా నివాసి గుగులోత్ జగన్ తన తల్లిదండ్రులు గుగులోత్ కౌసల్యా ,లక్ష్మణ్ పేర్ల మీద జి. కె.ఎల్ ఫౌండేషన్ స్థాపించి అమెరికాలో ఉండి ఇక్కడి విద్యార్థుల కోసం తమ సహకారం అందించడం గొప్ప విషయ మని అభినందించారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి పి.దేవంద్రచారీ హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దాతలు ఇచ్చిన స్టడీ మెటీరియల్ ను ఉపయోగించు కొని పరీక్షలకు సన్నద్ధం అయ్యి 100 శాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పరీక్షలకు రెండు నెలలు సమయం మాత్రమే ఉన్నందున ప్రణాళిక బద్ధంగా ఇష్టంగా చదవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్ మెంట్ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సహాకారం అందించాలనే సంకల్పంతో ఈ ఫౌండేషన్ లు స్థాపించడం జరిగిందని ఈ సహకారాన్ని వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించి భౌవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు రాబోయే రోజుల్లో మా రెండు సొసైటీల కలిసి ఎక్కువ మంది విద్యార్థులకు సహకారం అందిస్తామని తెలిపారు.జి కె ఎల్ ఎఫ్ ప్రతినిధులు భూక్య సంధ్య,చెడుపాక యాకయ్య,స్ఫూర్తి ఎడ్యుకేషన్ సభ్యులు ఉపేందర్ రెడ్డి.వెంకట్ రెడ్డి. పాఠశాల ఉపా ద్యాయులు, గాయత్రీ,వనజ,విజయలక్ష్మి, పల్లవి,సరిత, నాగలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలనలో పారదర్శకత కోసమే గ్రామ సభలు: మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి...

**గన్నేరువరం, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలనలో పారదర్శకత కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి లో మంగళవారం నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న మరో నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులు గుర్తింపు ప్రక్రియ పారదర్శకంగా జరగాలనే తలంపుతోనే గ్రామసభలు నిర్వహిస్తున్నదన్నారు. ఈనెల 26 నుంచి అమలు చేసే ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులకే లబ్ధి చేకూరుస్తామని ఆయన వివరించారు. అర్హులైన వారందరికీ పథకాలు అందుతాయని, జాబితాలో అనర్హులు ఉంటే తొలగిం చడం జరుగుతుందన్నారు. జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ గ్రామసభలో ఇంచార్జి మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ సుదర్శన్, వ్యవసాయ విస్తరణాధికారి ప్రశాంత్, గ్రామ కార్యదర్శి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ముస్కు తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, చిట్కూరి అనంత్ రెడ్డి పాల్గొన్నారు.



## ఆరోగ్య మహిళ కార్యక్రమము వైద్య శిబిరాన్ని నిర్వహించిన 44వ డివిజన్ కార్పొరేటర్





**కరీంనగర్ టౌన్, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ కార్పొరేషన్ 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ ఆధ్వర్యములో స్థానిక సత్యసాయి మందిరము నందు మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆరోగ్య మహిళ కార్యక్రమము నిర్వహించినారు, ఇందులో వివిధ మహిళలు వారి యొక్క ఆరోగ్య సమస్యల గురించి డాక్టరుని కలిశారు, అంతేకాకుండా ఈ నిక్షయ్ శివార్ హెల్త్ క్యాంప్ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు 100రోజుల్లో క్షయ్యాధి నియంత్రణ, టిబి వ్యాధి నియంత్రణలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామని, కార్పొరేటర్ మెండి శ్రీలత తెలిపారు. ఈ శిబిరానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వారికి వైద్యులు మెడికల్ టెస్టులు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు, ఎఎన్ఎం సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గుజిలితండా పాఠశాల పునః ప్రారంభం శుభ పరిణామం..

- విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేసిన మైస శ్రీనివాస్..



**సీరోలు, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం కొత్తూరు శివారు గుజిలితండా ప్రాథమిక పాఠశాల పది సంవత్సరాల తరువాత పునః ప్రారంభించారనే విషయం తెలుసుకున్న టిపిటియప్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మైస శ్రీనివాస్ లు గుజిలితండా ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. సొంతంగా విద్యార్థులకు నోట్ బుక్స్.పెన్ను.పెన్సిల్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా మూతపడిన ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ కు ధన్యవాదాలు తెలిపారు..అదే విధంగా పాఠశాల పునః ప్రారంభం చేయడానికి విశేష కృషి చేసిన మలిశెట్టి వేణు ను అభినందించారు.పాఠశాలకు ప్రతి రోజు విద్యార్థులు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాలకు ఇంకా ఎమైనా అవసరం ఉంటే తప్పకుండా సహాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యస్ విద్యాసాగర్.భాగ్యలక్ష్మి.అంగన్ వాడి టీచర్ జాటోతు సరిత.అయా దారవతు ప్రమీల.తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పైన గుండె పోటుతో గీతా కార్మికుడు మృతి



**మొగుళ్లపల్లి, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మొగుళ్ళపల్లి మండలంలోని ఇసిపేట గ్రామం లో గీతా కార్మికుడు గాజుల మొగిలి (49) కల్లు గీస్తుండగా.. చెట్టుపైనే గుండెపోటుతో మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా.. దిగే క్రమంలో మధ్యలో గుండెపోటు రావడంతో చెట్టుపైనే కుప్పకూలారు. తోటి గీతా కార్మికులు గుర్తించి, క్రిందికి దించి హాస్పటల్ కు తరలించిన అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గీతా వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న గాజుల మొగిలి కుటుంబానికి న్యాయం చేయాలని గీతా కార్మికులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## నేషనల్ హెల్త్ మిషన్ అధికారుల సందర్శన





**ఖానాపూరం, జనవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అశోక్ నగర్ 1 సబ్ సెంటర్కి పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ మానిటర్ టీం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ హెల్త్ మిషన్ వారు సందర్శించి సబ్ సెంటర్లో జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల మీద సర్వే చేయడం జరిగింది.మానిటరింగ్ చేయడం జరిగింది .అన్ని రకాల ఆరోగ్య నేషనల్ హెల్త్ మిషన్ సంబంధించిన ఆరోగ్య కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు.చేపడుతున్న కార్యక్రమాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజ్ కుమార్ పిఆర్సి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ శ్రవణ్ కుమార్ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ గాంధీ గ్రామ్ తమిళనాడు మరియు,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ పల్లె డాక్టర్ ,డాక్టర్ రాకేష్ మరియు వైద్య సిబ్బంది రాంప్రసాద్ రెడ్డి రమాదేవి రమ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కవ్వంపల్లి పరామర్శ



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి గ్రామానికి చెందిన ముస్కు కౌసల్య, గన్నేరువరం గ్రామానికి చెందిన గొల్లపల్లి నరేష్ ఇటివల మరణించగా వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్య దర్శి చిట్కూరి అనంతరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ముస్కు కరుణాకర్ రెడ్డి, నాయకులు కటకం తిరుపతి, నాయకులు గొల్లపల్లి రవి, న్యాత జీవన్ ఉన్నారు.



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి...



**బెజ్జంకి, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలనలో జనవరి 26 నుండి అమలు చేసే ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

## నూతనంగా ప్రారంభించిన సహకార సంఘం కార్యాలయం, కాంప్లెక్స్... కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే...





**బెజ్జంకి, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బెజ్జంకి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సంఘ కార్యాలయం,బ్యాంకేట్ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డితో కలసి ప్రారంభించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

## చిలుక్కోయాలపాడులో గ్రామ సభలను నిర్వహించిన ఎంఎఓ





**మహబూబాబాద్, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామంలో మండల అగ్రికల్చర్ అధికారి మురళీమోహన్ ప్రజా పాలన గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, నమోదు కాని వారు ఈనెల 21 నుండి 25 వరకు అర్జీల సేకరణ ఉంటుందని, అనంతరం 26 తరువాత లబ్ధిదారుల పూర్తి ఎంపిక నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎస్ఓ ఆర్.సింధు, మన్నెగూడెం ఏఈఓ .వై. కర్ణ, వివిధ గ్రామ కార్యదర్శులలు చంద్రయ్య, గురు స్వామి, చిలుక్కోయాలపాడు గ్రామ కార్యదర్శి యాకూబ్ పాషా, సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీను, గ్రామ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగటి ప్రభాకర్, గ్రామ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలిన రవికుమార్, గ్రామ ప్రజలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాయపట్నం లిఫ్ట్‌ను పరిశీలించిన ధర్మపురి శాసనసభ్యులు విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**వెల్గటూర్,జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలోని లిఫ్ట్ ను మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మండల నాయకులతో ,రైతులతో కలిసి పరిశీలించారు.ఈ సంధర్బంగా విద్యుత్ ట్రిప్ ఐ ప్రతి సారి లిఫ్ట్ మోటార్లు ఆగిపోవడంతో కొంత ఇబ్బంది కలుగుతుందని రైతులు విప్ లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా విద్యుత్ అధికారులతో మాట్లాడి అట్టి సమస్యను పరిష్కరించాలని ఆయన సూచించారు. అనంతరం లిఫ్ట్ లో నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని,రైతుల సాగు నీటి విషయంలో ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**వెల్గటూర్, జనవరి 21 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ఓడ్డెర కాలానికి చెందిన సంపంగి జంపయ్య శబరిమల దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బెంగళూరులో ప్రమాదవశాత్తు గుండెపోటుతో మృతి చెందగా మంగళవారం రోజున వారి పార్థివదేహం స్వగ్రామానికి చేరుకోగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జంపయ్యపార్థివ దేహానికి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సంధర్బంగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేస్తూ జాంపయ్య పిల్లలు మనస్విని, ప్రతీక్ లకు తన స్వంత ఖర్చుతో పదవతరగతి వరకు ఉచితంగా చదివిపిస్తానన్ని హామీ ఇచ్చారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం...

- పచ్చునూర్‌లో గోదాం నిర్మాణానికి హామీ
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి..





**మానకొండూర్, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతుల సంక్షేమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం మానకొండూర్ మండలం దేవంపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగా రైతులను ఆదుకోవడానికి రుణమాఫీని అమలు చేశామన్నారు. రుణమాఫీతో లబ్ధిపొందిన వారిలో దేవంపల్లి గ్రామంలో 177 మంది రైతులు ఉన్నారని, వీరిలో లక్ష లోపు రుణమాఫీ పొందిన వారు 18 మంది, లక్షన్నర లోపు రుణమాఫీ పొందిన వారు 74 మంది, రెండు లక్షల రుణమాఫీ పొందిన వారు 85 మంది ఉన్నారని ఎమ్మెల్యే వివరించారు. ప్రతిష్టాత్మంగా అమలు చేయనున్న నాలుగు పథకాల్లో రైతులకు సంబంధించి రైతు భరోసా, రైతు కూలీలకు సంబంధించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు కూడా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. **సహకార వ్యవస్థ బలోపేతానికి సర్కారు చర్యలు...** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన సహకార వ్యవస్థను పటిష్టపర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని ఎమ్మెల్యే కవ్వంపల్లి చెప్పారు. అందులో భాగంగా సహకార సంఘాల భవనాలు, గోదాముల నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. శంకుస్థాపన చేసిన ఆరు నెలల వ్యవధిలో సంఘ భవనాలను నిర్మించి ప్రారంభోత్సవాలు చేసుకోవడం ముదావహమని పేర్కొంటూ సంఘ చైర్మన్, డైరెక్టర్లు అభినందనలు తెలియజేశారు. దేవంపల్లి సహకార సంఘం పరిధిలోని పచ్చునూరు గ్రామంలో కూడా గోదాం నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లతా ప్రభాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ కుమార్, కనుకం అశోక్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోండ్ల సురేశ్, ఇర్ఫాన్, వరాల చారి,టేకుమల్ల అంజయ్య, సాయిరి దేవయ్య, గొల్లెన కొమురయ్య, సహదేవ్, ఆంజనేయులు, ప్రేమ్,శ్యామ్, నరేశ్, రాకేశ్ సొసైటీ పరిధిలో దేవంపల్లి, లలితాపూర్, పచ్చునూరు గ్రామాలకు చెందిన రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## గ్రామ సభలను విజయవంతం చేయండి

- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, జనవరి 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇల్లు ,రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపిక కోసం నేటి నుండి 4 రోజుల పాటు ఏర్పాటు చేయనున్న గ్రామ సభలలో మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలందరూ పాల్గొని అధికారులకు సహకరిస్తూ నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందే విధనంగా భాగస్వాములు కావాలని మనవి.

## ఎస్ఎస్సి వర్గీకరణ కోసం దండోరా మోగిద్దాం

- హుజురాబాద్ డివిజన్ కళామండలి ఎంపిక
- డివిజన్ ఇంచార్జ్ మరియు నియోజకవర్గ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష



**జమ్మికుంట, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మాదిగల హక్కులు సాదించుకోవడమే ధ్యేయంగా మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు – వేల గొంతులు కళా ప్రదర్శన ఫిబ్రవరి 7వ హైదరాబాద్ నడిబొడ్డున జరిగే కార్యక్రమానికి హుజురాబాద్ డివిజన్ కమిటీని లక్ష డప్పుల వేల గొంతుల నియోజకవర్గ ఇంచార్జి , నియోజకవర్గ అధ్యక్షురాలు ఆకినపల్లి శిరీష అద్వర్యం లో డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.హుజురాబాద్ డివిజన్ ఉపాధ్యక్షుడిగా రాం శ్రీకాంత్ కమిటీ సభ్యులుగా ఉట్ల సంపత్ , ఇళ్ళందుల భద్రయ్య, నమిండ్ల సంపత్ హుజురాబాద్ మండల అధ్యక్షులుగా ఎర్ర శ్రీధర్, జమ్మికుంట మండల అధ్యక్షులుగా రామంచ రాజేందర్ ,ఇల్లంతకుంట మండల అధ్యక్షులుగా మేకల నరేష్, వీణవంక మండల అధ్యక్షులుగా అంబాల మధునయ్య లను ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కళామండలి జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)మాట్లాడుతూ హుజురాబాద్ డివిజన్ కమిటీ కి, వివిధ మండలాల అధ్యక్షు లకు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 22న లక్ష డప్పులు వేల గొంతులు కరీంనగర్ పెద్దపల్లి సమన్వయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నందున పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే సభకు అధిక సంఖ్యలో డప్పు కళాకారులు కవులు మేధావులు, మాదిగ మాదిగ ఉపకులాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా లక్ష డబ్బులు వేల గొంతుల రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల ఇన్చార్జ్ రామంచ భరత్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర ఆదిత్య, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు బోయిన సమ్మయ్య, కవి రచయిత చిట్యాల విజేందర్ (సివిఆర్ బౌద్ధ) , కళామండలి జిల్లా ఉపాధ్యక్షులు అంబాల శ్రీరామ్, రాచపల్లి ప్రవీణ్, కార్యదర్శి అందాస్ నారాయణ, జీడి మోహన్, అంబాల రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- కొత్తపల్లి మండలం బద్దిపల్లి ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న సుడా చైర్మన్
- డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసి,పదేళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమన్న సుడా చైర్మన్
- గ్రామ సభకు అధిక సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు



**కరీంనగర్ జిల్లా, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తుందని లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులతో పాటు ఇప్పుడు జరిగే గ్రామ సభలలో ఇచ్చిన దరఖాస్తులు మరియు ఈ గ్రామ సభలలో హాజరుకు వీలుకాకపోయినా సంభందిత అధికారులకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు అన్నిటినీ పరిశీలించి అర్హులందరికీ పథకాలు అందేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో వ్యవసాయానికి పనికి రాని భూములకు రాళ్ళు రప్పలకు కూడా రైతు భందు ఇచ్చారని రైతుభరోసా ఉద్దేశ్యమే సాగుకు పెట్టుబడి అని వ్యవసాయమే చేయనప్పుడు ఎందుకు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో భూమిలేని నిరుపేదల గురించి ఏ ఒక్క రోజు వాళ్ళు ఆలోచన చేయలేదని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు కూడా పన్నెండు వేల రూపాయలు ఇచ్చి ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని ఉపాధి హామీ పనులలో కనీసం ఇరవై రోజులు పని చేసి ఉంటే సరిపోతుందని నరేందర్ రెడ్డి అన్నారు. కేసిఆర్ మాటల గారడీతో అల్లుడు వస్తె ఎక్కడ పడుకుంటాడు మేకలు ఎక్కడ కట్టేస్తారు అని గతంలో కాంగ్రెసోళ్ల డబ్బా ఇల్లు కట్టించారు మేము డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిస్తామని ఒట్లేయించుకొని రెండు సార్లు మోసం చేశారనీ, కానీ ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఎంపివో నర్సింహరెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ అనూష, డిప్యూటీ తహశీల్దార్ సుమలత, ఆర్ఐ రజినీ కుమార్, ఏఈవో రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి కన్యాకుమారి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి గౌడ్,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, పర్శరాములు,శేఖర్,రవి,మాజీ సర్పంచ్ లక్ష్మయ్య అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 27వ డివిజన్ హుస్సైనిపురలో ప్రజా పాలన కార్యక్రమ్ విజయవంతం: అబ్దుల్ బారి



**కరీంనగర్ టౌన్, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా హుస్సేనిపుర 27వ డివిజన్ లో ఈ రోజు ప్రజపాలన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు ఇంద్రమ్మ ఇండ్లు, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇండ్ల లోన్ల కొరకు, కొత్తరేషన్ కార్డ్స్ కొరకు దరఖాస్తులు మరియు రేషన్ కార్డులు రానివారికి మళ్లీ దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. 27వ డివిజన్ ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని. నగర సిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ అబ్దుల్ బారి తెలిపారు, గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లను, ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వక పొడవం వల్ల ప్రజలు గత ప్రభుత్వానికి ఎన్నికలలో సరైన బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా కార్యకలాపాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ అబ్దుల్ బారి, 27వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి.సిరాజుద్దీన్, అల్తాఫ్ పాల్గొన్నారు.

# సేవ చేసే భాగ్యం అందరికీ రాదు

**● మానవసేవే.... మాదవసేవ ● సంతృప్తిగా చేసే సేవ ఒక్కరోజైనా గొప్ప అనుభూతి ● ఉత్కల జననీ సేవా సమితి చైర్మన్ బీరెన్ కుమార్ దాస్ ● సంవత్సర కాలంగా ప్రతి నెల చివరి ఆదివారం 300 మంది క్యాన్సర్ బాధితులకు ఉచిత భోజనం, ఇతర సేవా కార్యక్రమాలు**



**ఖమ్మం, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** సేవ చేసే భాగ్యం అందరికీ రాదని, మానవసేవే మాదవసేవని ఉత్కల జననీ సేవా సమితి చైర్మన్ బీరెన్ కుమార్ దాస్ అన్నారు. హైదరాబాద్ లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ముందు "ఉత్కల జననీ సేవా సమితి" ఆధ్వర్యంలో ప్రతి నెల చివరి ఆదివారం సుమారు 300 మందికి పైగా క్యాన్సర్ బాధితులకు రైస్, వెజ్ మిక్స్ కర్రీ, పప్పు, ఊరగాయ, ఒక ఫ్రై, పెరుగుతో అన్నం సమృద్ధిగా వడ్డించడం జరుగుతోంది. ఈ సందర్భంగా "ఉత్కల జననీ సేవా సమితి చైర్మన్ బీరెన్ కుమార్ దాస్" మాట్లాడుతూ... ప్రతి మనిషిలో తాను, తన కుటుంబం, తన సంపాదన పేరుతో... బంధుత్వం తగ్గిపోతూ మానవత్వాన్ని మరచిపోతున్నారన్నారు. ఎంత సంపాదించినా పోయేటప్పుడు ఏమీ తీసుకుపోమన్నారు. ప్రస్తుత కాలంలో మానవుడు చేస్తున్న తప్పిదాల వల్ల వాతావరణంలో మార్పులు, తినే వస్తువులు, పంట పొలాలు, కూరగాయలు, పాలు, చికెన్, మటన్లు అన్ని కలుషితం అయిపోయి భయంకరమైన వ్యాధులతో మానవుని జీవితం సగానికే పడిపోయిందన్నారు. నెలకు ఒక్కరోజైనా చేతనైనది అందించి చేసే సేవ ఎంతో సంతృప్తినిస్తుందని చైర్మన్ బీరెన్ కుమార్ దాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ప్రకారం.. హైదరాబాద్ లో వివేకానంద నగర్ లో విడివిడిగా వివిధ ఉద్యోగాలు, వ్యాపారాలను నగరంలోని వివిధ ప్రాంతాల్లోనే పనిచేసే మిత్రులందరం కలిసి 'ఉత్కల జననీ సేవా సమితి'గా ఏర్పాటు చేసుకున్నాం. అన్నదానం మహాదానమనే నిర్ణయానికి వచ్చి ప్రతి నెల రెండవ వారంలో మీటింగ్ ఏర్పాటు చేసుకొని ఉన్నదానిలోనే విరాళంగా ఆర్థిక సాయం అందించి నెలలో చివరి ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు లేచి అన్ని కూరగాయలు, బియ్యం వివిధ సరుకులతో వంట ఏర్పాటుచేసుకొని 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వచ్చి సుమారు 300 మందికి పైగా క్యాన్సర్ బాధితులకు రైస్, వెజ్ మిక్స్ కర్రీ, పప్పు, ఊరగాయ, ఫ్రైస్, పెరుగుతో అన్నం సమృద్ధిగా వడ్డించి, మనుషులందరూ సమానం అనే నినాదంతో మా సభ్యులు కూడా అక్కడే అన్నం తిని ఆ రోజు బాగా పని చేసిన సమితి సభ్యులను అక్కడే శాలువతో సన్మానించడం జరుగుతుందన్నారు. గత నెల చివరి ఆదివారం బేగంపేట రైల్వే స్టేషన్లో, పిఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి దగ్గర 100 మందికి కప్పుకోవడానికి రగ్గులు పంపిణీ చేశారు. ఇలా గత సంవత్సర కాలంగా వివిధ రూపాలలో సేవలు అందిస్తున్నామని ఒక్కరోజైనా ఈ సేవా ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. మానవుని రూపంలో దేవుడు సహాయం చేస్తారు అనే నానుడి 'ఉత్కల జననీ సేవా సమితి సభ్యుల' రూపంలో క్యాన్సర్ బాధితులకు కనబడుతోంది. ఈ కార్యక్రమంలో ముఖ్య సభ్యులు బికాష్, మనోజ్, రంజాన్, సంజయ్ దాదా, బికాష్, ఖాన్ సాహెబ్, ప్రతాప్ రావు, శ్రీకాంత్, బసంత్, జ్యోతి రంజన్, చిట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిడుగు రామ్మూర్తి జాతీయ సాహిత్య పురస్కారానికి కవి గంప ఉమాపతి ఎంపిక...

**కరీంనగర్ టౌన్, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని గాయత్రి నగర్ కు చెందిన ప్రముఖ కవి గంప ఉమాపతి గిడుగు రామ్మూర్తి పంతులు స్మారక జాతీయ పురస్కారానికి ఎంపిక అయ్యారు. ఈమేరకు బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో ఈ స్మారక జాతీయ పురస్కారాన్ని కవి ఉమాపతికి ఫౌండేషన్ నిర్వాహకులు అందజేయనున్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక సంయుక్తంలో ఇచ్చే ఈ పురస్కారానికి వందలాది మంది కవులు తెలుగు రాష్ట్రాల నుంచి ఉండగా, కరీంనగర్ పట్టణవాసి గంప ఉమాపతికి జాతీయ స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక కావడం పట్ల జిల్లాకు చెందిన పలువురు కవులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక అంశంలో ఎందుకిలా అనే పుస్తకం వ్రాసినందుకు గంప ఉమాపతి ఈ స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు 1958లో కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని బెజ్జంకి



మండలం దాచారం గ్రామంలో గంప నారాయణ యశోద దంపతులకు జన్మించిన ఉమాపతి కరీంనగర్ లో ఇంటర్, డిగ్రీని పూర్తి చేశారు. తెలుగు పత్రికలలో ఎన్నో కవితలు ఉమాపతి వ్రాసినవి ప్రచురితమయ్యాయి. సమాజాన్ని చైతన్యపరిచేలా, అభ్యుదయ భావాలతో, నిజాయితీకి నిలువు టద్దంగా, నైతిక విలువలతో కూడిన జీవనం కొనసాగిస్తున్న ఉమాపతి సేవలకు ఈ జాతీయ స్మారక సాహిత్య పురస్కారం దక్కింది. నేడు జరిగే ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి రాధా రాణి




ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. జిల్లా వాసవి ఈ అరుదైన స్మారక సాహిత్య పురస్కారం లభించడం పట్ల జిల్లా వ్యాప్తంగా కలుగులో సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# 25న సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**● సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి**



**కురవి, జనవరి21(పిసిడబ్ల్యూ న్యూస్):** బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వందేళ్ల సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపునిచ్చారు. కురవి మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన విజయ సారథి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సంగ్రామంలో పాలుపంచుకొని స్వతంత్ర భారతావనిలో పాలకవర్గాల అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై సమరసింహ పోరాటాలు నిర్వహించి అనేక హక్కులను సాధించి పేద కార్మిక కర్షక వర్గాల పక్షపాతిగా సైతాంతిక ప్రాతిపదికగా పనిచేస్తున్న ఏకైక వందేళ్ల పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. ఈనెల 25న శతాబ్ది ఉత్సవాలను మహ బాద్ పట్టణంలో ఘనంగా నిర్వహిస్తు, మానుకోట నియోజకవర్గ ప్రథమ ఎమ్మెల్యేగా పనిచేసిన తీగల సత్యనారాయణ విగ్రహావిష్కరణ, తెలంగాణ సాయుధ పోరాట చిహ్నాలను ఆవిష్కరిస్తున్న సందర్భంగా జరిగే బహిరంగ సభ జయ పదానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరు నాగేశ్వరరావు కురవి మరిపెడ డోర్నకల్ దంతాలపల్లి మండల కార్యదర్శులు కరణం రాజన్న, మారగాని బాలకృష్ణ, టి రమేష్, పోలేపాక వెంకన్న, బుర్ర సమ్మయ్య, బుడమ వెంకన్న తురక రమేష్, దొంతు రామ్మూర్తి, ఆర్ రవి,నర్సింగం గురవయ్య, బొల్లం ఉప్పలయ్య,దూది కట్ల సారయ్య, కలగూర నాగరాజ్, నిలుగొండ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# 22 జీపి ల నిరక్షరాస్యులను అక్షరాస్యతగా తీర్చిదిద్దాం

**● కలెక్టర్ ఆదేశాలతో సిఎస్ఆర్ నిధుల మంజూరు చేసిన ఓరియంట్ అధికారులు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం అధికారులు 22 గ్రామపంచాయతీలో ఉన్న నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతాం. ఇండియా లిటరసీ ప్రోగ్రాం కింద కాసిపేట్ మండలంలోని 22పంచాయతీలోని నిరక్షరాశులలో 100% అక్షరాస్యత తేవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల తో ఓరియంట్ సిమెంట్, దేవాపూర్ సిఎస్ఆర్ నిధుల కింద 13,83,480/- అందజేయడం జరిగింది. ఓరియంట్ సిమెంట్ యూనిటీ అయిన బాలగిరిధర్ చేతుల మీదుగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కి చెక్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జి ఎంఆనంద కులకర్ణి, ఏవీపీ మైన్స్ సహరే, పాల్గొన్నారు.




# పేదలకు లబ్ధి చేకూర్చడమే ప్రభుత్వ ధ్యేయం

**● చైర్ పర్సన్ సోదా అనిత- రామకృష్ణ ,మున్సిపల్ కమిషనర్ కే సుష్మ**

**పరకాల, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుపుట కొరకు నేటి మంగళవారం నుండి ఈ నెల 25 వరకు జరిగే గ్రామసభ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత-రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం దారిద్రరేఖకు దిగువనున్న ప్రతి పేద కుటుంబానికి పేద ప్రజలకు అందించడమే ధ్యేయంగా అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలనే లక్ష్యంతో ఈ ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలో గ్రామసభలో నిర్వహించి లబ్ధిదారులను ప్రజా సమక్షంలో ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా కమిషనర్ సుష్మ మాట్లాడుతూ.. గ్రామ సభల ద్వారా ఇప్పటికే లబ్ధి పొందిన వారు కాకుండా కొత్తగా అప్లికేషన్ ఇచ్చే వారి నుండి అప్లికేషన్ స్వీకరించి వారిని లబ్ధిదారులను గుర్తించడంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నేడు (బుధవారం) 3,4,15,16,17,22 వాడుల ప్రజలు స్థానిక జూనియర్ కాలేజీ మైదానం నందు నిర్వహించనున్న గ్రామ సభకు హాజరై అప్లికేషన్లు సమర్పించవలసిందిగా కోరారు. వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, తాసిల్దార్ భాస్కర్, ఏఈఓ శైలజ వార్డు కౌన్సిలర్లు ఏకు రాజు, గొర్రె స్రవంతి, నల్లెల జ్యోతి, దామెర మొగిలి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ వాదుల కబడ్డీ పోటీలో ' ఏ ' టీమ్ విజయం



**కరీంనగర్, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** రిపబ్లిక్ డేను పురస్కరించుకొని న్యాయవాదుల కబడ్డీ పోటీలను కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి వెంకటేష్ ప్రారంభించారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఏ, బి, సి, డి టీమ్ లుగా ఏర్పడి పోటీలు జరుగగా ఫైనల్ లో డి టీమ్ పై ' ఏ ' టీమ్ విజయం సాధించింది. ఏ టీమ్ లో జి మల్లేశం, బెజ్జంకి శ్రీకాంత్, రామాంజనేయులు, గుడిపాటి సత్యం రెడ్డి బి శ్రీకాంత్ ,బలరాం నాయక్ , ఎం రజినీకాంత్ ,కొత్త ప్రకాష్, లక్కం కిషోర్ చంద్ర ప్రకాష్ రెడ్డి ,షేక్ మజీద్, సిహెచ్ సురేందర్, ఈ వి కృష్ణ కే ఏ భాస్కర్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు పీవి రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. కబడ్డీ ఇన్చార్జి గా జి మల్లేశం వ్యవహరించారు. విజేతలను రిపబ్లిక్ డే రోజున జిల్లా జడ్జి బి ప్రతిమ బహుమతులను అందజేస్తారు.

## కామ్రేడ్ విఐ లెనిన్ శత జయంతి



**కాప్రా, జనవరి 21(పిసీడబ్ల్యూ న్యూస్):** సామ్రాజ్య వాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ యోధుని శతజయంతిని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయం కమలానగర్లో 21 1 2025 ఉదయం 11 గంటలకు మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ వి ఐ లెనిన్ శత వర్ధంతి ముగింపు సందర్భంగా నివాళి కార్యక్రమం జరిగింది. పార్టీ సీనియర్ నాయకులు కొడుకు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. కామ్రేడ్ వి ఐ లెనిన్ చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ జి శ్రీనివాసులు, కామ్రేడ్ వినోద, సీనియర్ నాయకులు జయ ప్రకాష్ లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ సాంస్కృతిక రంగం కార్యదర్శి శ్రీమన్నారాయణ గారు మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మొట్టమొదటి మహనీయులని స్పృశిస్తూ రాజ్యాన్ని నిర్మించిన మహోన్నత యోధుడు అని చెప్పారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడంతో పాటు, రష్య లాంటి దేశంలో సోషలిజం నిర్మించవచ్చునని రుజువు పరిచారు. కష్టజీవులకు అధికారాన్ని ఇచ్చి అందరికీ సమాన అవకాశాలు కల్పించిన గొప్ప యోధులని చెప్పారు. జి శ్రీనివాసులు మాట్లాడుతూ లెనిన్ ఆచరణాత్మక మార్గదర్శకంలో మనందరం పనిచేయాలని కోరారు. కా౹౹ వినోద్ మాట్లాడుతూ జార్ చక్రవర్తికి వ్యతిరేకంగా పోరాటం చేసి విజయం సాధించారని అన్నారు. అధ్యక్షులు గౌడుగు యాదగిరి రావు మాట్లాడుతూ ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో మార్క్సిజం తోపాటు లెనినిజం కూడా రూపొందించబడి మార్క్సిజాన్ని పరిపుష్టం చేసిందని అన్నారు. భారతదేశంలో కూడా సంక్షోభాలు తలెత్తినపుడు మాక్సిజం లెనినిజం బాటలో ముందుకు సాగాలని చెప్పారు. సభ్యులు అందరూ లెనిన్ చిత్రపటానికి పూల ఓను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొడుగు యాదగిరిరావు, ఎన్ శ్రీనివాస్, ఉన్ని కృష్ణన్, జయప్రకాష్, వెంకటరమణయ్య, శోభ, గౌస్య, జి శ్రీనివాసులు,మంగ, ఆదాము మరియు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 5వ డివిజన్ ప్రజల నుండి మంచి స్పందన: 5వ డివిజన్ ఇన్చార్జి షబానా మహమ్మద్

**కరీంనగర్ టౌన్, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 5వ డివిజన్ హుస్సైనిపురలో ప్రజాపాలన కార్యక్రమును నిర్వహించడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు ఇంద్రమ్మ ఇండ్లు, ఖాళీ స్థలం ఉన్న వారికి ఇండ్ల లోన్ల కొరకు, కొత్తరేషన్ కార్డ్స్ , కార్డ్స్ రానివారు మళ్లీ దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. 5వ డివిజన్ ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని. 5వ డివిజన్ ఇన్చార్జి షబానా మహమ్మద్ తెలిపారు.



# కాంగ్రెస్ కార్యకర్తలు సర్వేలో అధికారులతో కలిసి భాగస్వాములవ్వాలి

**• అర్హులైన లబ్దిదారులు ఆందోళన చెందవద్దు, ప్రతి ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు • వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు**



**హనుమకొండ, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభలను కాంగ్రెస్ కార్యకర్తలు సర్వేలో అధికారులతో కలిసి విజయవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు 4 పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు ఐనవోలు మండల పరిధిలోని పున్నెలు గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని అప్లికేషన్లు స్వీకరించారు. కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి కాంగ్రెస్ కుటుంబ సభ్యులు నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, నూతన రేషన్ కార్డుల పంపిణీ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. నేటి నుంచి నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చుని లబ్ధిదారులకు సూచించారు. దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం, భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం, గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఏఓ, ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ అధికారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అంగన్వాడి, ఆశ వర్కర్లు, మరియు మాజీ జడ్పీటీసీ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మహిళ మండల అధ్యక్షురాలు ఇళ్ళందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, మాజీ సర్పంచ్ కత్తి దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇళ్లందుల సారయ్య, సీనియర్ నాయకులు రాయపురం సాంబయ్య, పోలేపల్లి బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, బొమ్మెనేని రాకేష్ రెడ్డి మండల గ్రామ, స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు: రక్షక బటాథికారి ఉమ్మసాగర్





**వెల్గటూర్, జనవరి 21(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా కరీంనగర్, రాయపట్నం రాష్ట్ర రహదారి అనుకోని ఉన్న శాఖపూర్, కప్పారావుపేట, కిషన్ రావుపేట కూడలి గ్రామలలోకి వెళ్ళే పి.డబ్ల్యూ.డి. రోడ్డు మూలమలుపు వద్ద తరుచిగా ప్రమాదాలు జరుగుచున్నవి. అధిక వేగముతో నడుస్తున్న వాహనాల వలన నియంత్రణ కోసం స్పీడ్ బ్రేకర్ ను స్థానిక రక్షకబాతాధికారి ఉమాసాగర్, కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు పూదరి రమేష్, శాఖాపూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల తిరుపతి, సత్యం, నాగరాజు స్థానికుల యువకుల ఏర్పాటు చేయడం జరిగింది. స్పీడ్ తో వస్తున్నా వాహనాల స్పీడ్ నియంత్రణ కోసం, వాహనదారుల క్షేమం కోసం స్థానిక ఎస్. ఐ. ఉమా సాగర్ ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఎస్. ఐ. శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పుదారి రమేష్, సత్యం, పంజాల తిరుపతి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలానికి చిక్కిన గంజాయి బ్యాగ్



**హనుమకొండ, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట రైల్వే స్టేషన్ లో రహస్య ప్రదేశం రవాణా సిద్ధంగా వున్న నాలుగు కిలోల గంజాయి బ్యాగ్ ను మంగళవారం పోలీస్ జాగిలానికి చిక్కింది. వివరాల్లోకి వెళితే కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద మొత్తంలో గంజాయిని తరలిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు ఈ రోజు ఉదయం అందిన సమాచారంతో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు పోలీస్ జాగిలాలతో కాజీపేట రైల్వే స్టేషన్లో ప్రయాణికులతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేయగా ఫ్లాట్ ఫారం 1 చివర వరంగల్ వైపులో ప్రయాణికులు కూర్చుండే బల్ల రహస్యం భద్రపర్చిన బ్యాగ్ వద్ద పోలీస్ జాగిలం అరవడంతో అప్రమత్తమైన పోలీసులు బ్యాగ్ ను తెరిచి చూడగా అందులో నాలుగు కిలోల గంజాయిని గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

**• వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**హనుమకొండ, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** మోసపూరిత వాగ్దాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రజల సోమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో పాటు పిరమిడ్ లాంటి స్కీంల ద్వారా ప్రజల నుండి డబ్బును దోచేస్తున్నారు. ఈ స్కీంల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నేరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీంలను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత రుసుముతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పించడం జరిగింది. సభ్యత్వం పొందిన వారితో మరికొంత మంది వ్యక్తులను సభ్యత్వం కల్పిచే ఎక్కువ మొత్తం పెట్టిన పెట్టుబడికి రెట్టింపు వస్తుందని, ఎక్కువ మొత్తంలో సభ్యులను సభ్యులుగా చేర్పిస్తే పెద్ద మొత్తంగా డబ్బు వస్తుందని ప్రజలను మభ్యపెడుతూ కోట్లల్లో డబ్బు కొల్లగొట్టడం ఈ మల్టీ లెవెల్ స్కీంల ప్రధాన లక్ష్యమని ప్రజలు ముందుగా ఇది గుర్తించాలి. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ళు ప్రజల ఆత్యాశను తమ అయుధాలు మార్చుకొని సామాజిక మాద్యమాలు, మెయిల్స్ ద్వారా, ఇతర ప్రచార సాధనాల ద్వారా ప్రజల బలహీనతలను లక్ష్యంగా చేసుకొని ప్రజల దృష్టిని ఆకర్షించే రీతిలో ప్రకటనల పట్ల ప్రజలు మోసపోవద్దని. ఇలాంటి స్కీం పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి వుంటుందని. ఏవరైన ఇలాంటి స్కీంల ద్వారా మోసపోయి నట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్కుగాని లేదా https://www.cyber crime.gov.in అనే వెబ్సైట్లో కానీ సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయండి. ఆలాగే సైబర్ నేరాల భారీన పడిన బాధితులు కమిషనరేట్ పరిధిలో సైబర్ సెక్యూరిటీ అధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లోన్కైనా బాధితులు ఫిర్యాదు చేయవచ్చుని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## ప్రజల సమక్షంలో గ్రామసభలు నిర్వహిస్తున్నాం

**• పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియ**

**• ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**చిట్యాల, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం చల్లగరిగలో జరిగిన ప్రజాపాలన .. గ్రామసభల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ తేది వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని అట్టి జాబితాను ఫైనల్ చేయుటకు ప్రజల అభిప్రాయాలు సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచిం చారు. పథకాలు అమలు అనేది నిరంతర ప్రక్రియనని ప్రజల ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఏదైనా అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులు ఇవ్వాలని ఆయన సూచించారు.

## రాహుల్ గాంధీపై అక్రమ కేసులు నిరసిస్తూ బీజేపీ దిష్టిబొమ్మ దహనం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**• రాహుల్ గాంధీ ప్రజాదరణ ఓర్వలేకే అక్రమ కేసులు: జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ గౌహతి లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను నిరసిస్తూ ఈరోజు యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు ఆద్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్ లో బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గుర్రం వాసు మాట్లాడుతూ రాహుల్ గాంధీ మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీకి దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీజేపీ అక్రమ చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. చరిత్రలోనే నిలిచిపోయే విధంగా భారత్ జోడో యాత్ర చేపట్టిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ నాయకుల పై అక్రమ కేసులు ఆపకపోతే యువజన కాంగ్రెస్ పక్షాన పోరాటం మరింత తీవ్ర స్థాయిలో చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బోయిని కృష్ణ, ఫహాద్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తిని విష్ణు, తాళ్ళపెల్లి శ్రీకాంత్, కరీంనగర్ అసెంబ్లి ఉపాధ్యక్షులు జక్కుల అఖిలేష్, ఓరుగంటి కిషోర్, కుతాడి సాయి, కరీంనగర్ మండల అధ్యక్షుడు గట్టు ప్రశాంత్, మానకొండూర్ ఉపాధ్యక్షులు తొర్థి అరవింద్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర రాహుల్, మానకొండూరు ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శు లు పురుషోత్తం ఆశిష్, వుమ్మెతుల ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు ..ఏం అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని, 47, 61 వ డివిజన్ వార్డ్ సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతున్నామని, ఈ పథకాల వివరాలు డివిజన్ లో ప్రజలకు తెలియచేసి మీ అభిప్రాయాలను సేకరించడానికి ఈ వార్డ్ సభను ఏర్పాటు చేయడం జరిగిందని కాజిపేట 47, 61 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వార్డ్ సభలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణి చేయడం జరుగుతుంది. ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని స్వీకరించి పరిశీలిస్తామన్నారు. కొత్తగా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను అధికారులు స్వీకరిస్తారు. ఇల్లు కట్టుకునేనేదుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా స్థలం ఫ్లేని వారిది రెండవ జాబిత తయారు చేయడం జరిగింది. ప్రజా పాలనాలో దరఖాస్తు చేయని వారు చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు మున్సిపాల కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ శ్రీ రజాలి, జక్కుల రవీందర్ 47 డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, 61 డివిజన్ అధ్యక్షులు గజపాక రమేష్, మొహమ్మద్ అంకుష్ సాగరిక,, గొట్టిముక్కుల రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మానస మధు, ఇప్పా శ్రీకాంత్, మైసరపు సిరియల్ లారెన్స్ సిల్వర్ విజయభాస్కర్, దొంగల కుమారస్వామి, గరిగే శివ భానుచందర్, మొహమ్మద్ గౌస్ లింగమూర్తి, రాజు , గోపి, రమేష్, బబ్లు, బుసపాక శ్రీనివాస్, దారుల రాజ్ కుమార్, బిడారి రాజేందర్ పోగుల శ్రీనివాస్, మాతంగి స్వామి, రేవతి, లహరి, వెంకట స్వామి, శ్రవణ్ సారంగం భద్రయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జీవో క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**జగిత్యాల, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కలెక్టర్ శ్రీ బి.సత్యప్రసాద్, టి.ఎన్.జీ.ఓ. ల సంఘం 2025 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోలు జిల్లా సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ ఉద్యోగుల నిరంతర కృషి వలననే జగిత్యాల జిల్లా అన్నిరంగాలలో ముందు వరుసలో ఉన్నదని, ఈ సంవత్సరం కూడా ఇదే స్ఫూర్తి తో పనిచేద్దామని అన్నారు. తదుపరి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు సాహెద్బాబు, మహమూద్, రాజేందర్, రాజేశం, సుగుణకర్, మధుకర్, మమత, శైలజ, శ్రావణి, రాజశ్రీ, అరుణ, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, కుమారస్వామి, సంపత్, హరి ప్రసాద్, ప్రమోద్, మోహన్, మహేష్, కిరణ్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## సోనాపూర్, గట్రాపల్లి ఆర్టీసీ బస్సు ప్రారంభించండి

**- మంచిర్యాల డిఎంకు వినతిపత్రాన్ని సమర్పించిన మండల మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు**



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 21(పిసీడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల నుండి సోనాపూర్, గట్రాపల్లి వరకు నడుస్తున్న బస్సు కొన్ని కారణాల వలన రద్దు చేసినారు. మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం సోనాపూర్ గట్రావుపల్లి మారుమూల గిరిజన ప్రాంతాలు కావటంతో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం తో అక్కడి గిరిజన వాసులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. వారు మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 12 కిలోమీటర్లు దేవాపూర్ చేరుకుని అక్కడి నుండి బస్సు కు వెళ్లాల్సి ఉంటుంది. సాయంత్రం సమయంలో ఎటు వెళ్లలేక గిరిజనులు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని గతంలో నడిచిన ఆర్టీసీ బస్సు ను తిరిగి ప్రారంభించాలని మంచిర్యాల జిల్లా డిపో మేనేజర్ కి మంగళవారం కాసిపేట మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు పంగా లచ్చయ్య వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజనులు పడుతున్న అవస్థలను గమనించి బస్సును ప్రారంభించాలని కోరారు.

## నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో గల్ఫ్ ఏజెంట్‌కు 3 ఏళ్ల జైలు

• 1000 రూపాయల జరిమాన

**జగిత్యాల, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** గల్ఫ్ పంపిస్తానని డబ్బులు తీసుకొని నకిలీ వీసా ఇచ్చి మోసం చేసిన కేసులో గల్ఫ్ ఏజెంట్ కు కోర్టు 3ఏళ్ల జైలు శిక్ష తోపాటు రూ.1000 జరిమాన విధించింది.మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాగోజిపేట గ్రామానికి చెందిన రాపల్లి నాగేష్ కు నిజామాబాద్ జిల్లా పిప్పరి మండలం, భీమ్ గల్ గ్రామానికి చెందిన ఎగోలము మనోజ్ కుమార్ తో దుబాయ్ లో పరిచయం ఏర్పడింది. మనోజ్ తన దగ్గర దుబాయి దేశానికి చెందిన అలి – కో కంపెనీకి చెందిన వీసాలు ఉన్నాయని నమ్మించి రాపల్లి నాగేష్ మరియు అదే గ్రామానికి చెందిన మరో ఆరుగురి దగ్గర ఒక్కొక్కరి దగ్గర 40,000 రూపాయల చొప్పున మొత్తం 2,40,000/- రూపాయల నగదు తీసుకొని నకిలీ వీసాలు ఇవ్వడం జరిగింది. తమకు ఇచ్చిన వీసాలు నకిలీవని గమనించిన రాపల్లి నాగేష్ మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా నిందితుడు ఏగోలము మనోజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన మేడిపల్లి పోలీసులు కేసు విచారణలో భాగంగా కోరుట్ల జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ పావని సాక్షులను విచారించిన నిందితుడు మనోజ్ కుమార్ కు 3సంవత్సరాలు జైలు శిక్ష తోపాటు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఈ కేసులో ఏపీపీ గా ప్రణయ్ కుమార్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఎస్సైలు శ్యామ్ రాజ్, వి.వెంకటేశ్వర్ రావు, సీఎం ఎస్ ఎస్సై శ్రీకాంత్ ,కోర్ట్ కానిస్టే బుల్ మహేశ్వర్, నిందితునికి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. పై కేసులో నిందితునికి జైలు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ప్రమాదంలో ఆదుకున్న గన్నేరువరం పోలీసులు

- అభినందించిన సీఐ స్వామి ఎస్ఐ తాండ్ర నరేష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన ఎరవేలి పార్వారం కూతురు ప్రసన్న తో కలిసి ద్విచక్ర వాహనంపై గన్నేరువరం మండలం మాదాపూర్ నుంచి వల్లం పట్లకు వెళ్తుండగా కూనవానిపల్లె రోడ్డుపై కూతురు ప్రసన్న మెడ కు చున్ని చైన్ లో తట్టుకొని ఇద్దరు పడిపోయారు. దీంతో ప్రసన్నకు తీవ్ర గాయాలు కాగా కానిస్టేబుల్ పి. సాయి ప్రేమ్ ఖాసీంపేట గ్రామ సభ ముగించుకొని తిరిగి పోలీస్ స్టేషన్ కి వస్తున్న సమయంలో ప్రమాదాన్ని చూసి వెంటనే పోలీస్ పెట్రో లింగ్ వాహనంలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, సాయి, అరవిండ్‌లకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ప్రమాదం జరిగిన ప్రదేశానికి హుటాహుటిన చేరుకొని తండ్రి కూతురును పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో గన్నేరువరంలో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స వారిని ఇంటికి పంపించారు. హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, సాయి, అరవింద్, పి. సాయి ప్రేమ్‌లనుసిఐకర్రెస్వామి, ఎస్ఐ తాండ్ర నరేష్ అభినందించారు.

## బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,21(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా మానకొండూర్ నియోజవర్గం లో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బిజెపి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ ఆదేశాల మేరకు గన్నేరువరం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ చీఫ్ చేసిన వాక్యాలు భారతదేశంలో స్వతంత్రం ఇప్పుడే వచ్చిందంటూ మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తూ దేశ భవిష్యత్తు కోసమే నూతన నిర్మాణం జరగాలన్న రాహుల్ గాంధీ ని వారి మాటలను అడ్డుకునే శక్తి లేక భయపడి బిజెపి నాయకుల చేత బీజేపీ ప్రభుత్వం కావాలనే కేసులు పెట్టించడం నిజంగా హాస్యస్పదం అన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు అట్ల అనిల్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు ఎల్కపెల్లి సిద్ధార్థ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శలు తాడూరి వంశీకృష్ణారెడ్డి, దేశరాజు నవీన్, గన్నేరువరం మండలాధ్యక్షుడు రాపోలు నవీన్, మానకొండూరు మండల అధ్యక్షులు కొండ్రు సురేష్, తిమ్మాపూర్ మండలా ధ్యక్షులు కర్ర మణికంఠ, శంకరా పట్నం మండలాధ్యక్షులు ఆడెపు అజయ్, తిమ్మాపూర్ మండలం ఉపాధ్యక్షులు ఎలుక శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు ముడికే అజయ్, ముడికే కుమార్, మండల సెక్రెటరీ జయ ప్రకాష్ ,ఎన్ఎస్ యూఐ మండలా ధ్యక్షులు మంగారపు అనిల్, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ న్యాత నరేష్, కాంగ్రెస్ నాయకులు హరీష్, వెంకటేష్,సచిన్ అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు ఎటువంటి అపోహాలకు తావు లేదు

• వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అపోహాలకు తావు లేదని 11 వ డివిజన్ వార్డ్ సభలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 11 వ డివిజన్ పోతన ఆడిటోరియంలో జరిగిన వార్డ్ సభలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్ ల పంపిణి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ది దారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కుల గణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఇంతేకాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగుతుంది. అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తాం. సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహాలు పడొద్దని అన్నారు. అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలి. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బ్లాకు కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంబత్ యాదవ్, మొహమ్మద్ సమద్, మాడిశెట్టి రాజ్ కుమార్, గోల్కొండమ సాంబయ్య, సయ్యద్ అజ్గర్, సృజన్, కమల్, శివ ఏం. సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యపై మంచి భవిష్యత్తు పునాదులు వెయ్యాలి: ప్రిన్సిపాల్ మేకుల రమేష్



**చిట్యాల, జనవరి 21 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ప్రిన్సిపల్ మేకల రమేష్ ఆదేశాలతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అడ్మిషన్ల కోసం రెండవ రోజు చిట్యాల మండలంలోని శాంతినగర్ సిఆర్ పల్లి రామచంద్రపురం కైలాపూర్ గ్రామాలలోని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి 2025, 26 విద్యా సంవత్సరం గాను ఆదర్శ పాఠశాలలో ( మోడల్ స్కూల్) అడ్మిషన్ పొందగలరని కోరారు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఆంగ్ల మాధ్యమంలో విద్య సువి శాలమైన తరగతి గదులు డిజిటల్ తరగతులతోపాటు జేఈఈ, ఐ ఐ టి, నీట్ ఒకేషనల్ కోర్సులకు ప్రతిరోజు స్పెషల్ క్లాసులు నిర్వహించబడును. ఇటువంటి సౌకర్యా లను చిట్యాల,మొగుళ్ళపల్లి ,టేకుమట్ల, రేగొండ,పరకాల, భూపాలపల్లి. మండలాలకు చెందిన విద్యార్థి ని విద్యార్థులు అందరూ ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోగలరని మంచి భవిష్యత్తుపై ఆంగ్ల మధ్యమంలో పునాదులు వేయగలరని కోరారు ఆన్లైన్లో అడ్మిషన్లు ఫిబ్రవరి 28 వరకు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసాల వెంకటేశ్వర్లు శివ భాస్కర్ అశోక్ పాల్గొన్నారు

## సంక్షేమ పథకాల అర్హుల ఎంపికలో గందరగోళ వాతావరణం నెలకొంది

• గుర్తురు గ్రామ సభలో అసంతృప్తి వ్యక్తం చేసిన గ్రామస్తులు





**తొర్రూరు ప్రతినిధి, జనవరి 21(పీసీడబ్ల్యూ న్యూస్):**మహబూబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని గుంటూరు గ్రామపంచాయతీలో మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో సంక్షేమ పథకాలు అందరికీ అందలేదని గ్రామస్తులు కొందరు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వచ్చిన జాబితా వివరాలను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు. ఈ ఈ జాబితాలో పేరు రాకుండా ఎవరైనా ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు విన్నవించారు. సంక్షేమ పథకం విషయంలో గ్రామస్తులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. స్పెషల్ ఆఫీసర్, కార్యదర్శి,ఏవో, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిలుక్కోయాలపాడులో గ్రామ సభలను నిర్వహించిన ఎంఎఓ



**మహబూబాబాద్, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**సీరోల్ మండలం చిలుక్కోయలపాడు గ్రామంలో మండల అగ్రికల్చర్ అధికారి మురళీమోహన్ ప్రజా పాలన గ్రామసభలను పారదర్శకంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రైతు భరోసా, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, నమోదు కాని వారు ఈనెల 21 నుండి 25 వరకు అర్జీల సేకరణ ఉంటుందని, అనంతరం 26 తరువాత లబ్ధిదారుల పూర్తి ఎంపిక నిర్ణయించడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏఎస్ఓ ఆర్.సింధు, మన్నెగూడెం గ్రామ రెవెన్యూ అధికారి బాలకృష్ణ, ఏఈఓ .వై. కర్ణ, వివిధ గ్రామ కార్యదర్శులలు చంద్రయ్య, గురు స్వామి, చిలుక్కోయాలపాడు గ్రామ కార్యదర్శి యాకూబ్ పాషా, సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీను, గ్రామ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగటి ప్రభాకర్, గ్రామ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు బాలిన రవికుమార్, గ్రామ ప్రజలు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర గొర్రె, మేకల పెంపకం వృత్తిదారుల సంఘం కరీంనగర్ జిల్లా 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి జనవరి21(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణా రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకంవృత్తి దారుల సంఘం కరీంనగర్ జిల్లా 2025 క్యాలండర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులు కటికిరెడ్డి బుచ్చన్న యాదవ్ రాష్ట్ర కార్యదర్శి కడారి ఐలయ్య రాష్ట్ర కోశాధికారి కాల్వ శ్రీనివాస్ యాదవ్ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మా యాదవ్ దుండ్ర రాజన్న యాదవ్ జిల్లా కార్యదర్శి గీతాంజలి యాదవ్ బుస అంజన్న యాదవ్ జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండువేని రాజు ను కరీంనగర్ ప్రెస్ భవన్లో క్యాలెండర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో సొసైటీలలో ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా ఎన్నికలు పూర్తిస్థాయిలో జరగలేదు ఒకేసారి అన్ని గ్రామ సొసైటీలలో ఎన్నికలు జరిపించి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి వరకు చైర్మన్ పదవులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ ఈ ప్రభుత్వము చేస్తామని చేయలేదు వెంటనే 80% సబ్సిడీతో గొర్రెల కొనుగోలు చేసి ఇప్పించాలని ప్రభుత్వ పథకాలు అన్ని వర్తింప చేయాలని గొల్ల కురుమలకు 50 సంవత్సరాల వారికి 6000 పెన్షన్ ఇవ్వాలి దేవాదాయ చైర్మన్ పదవులు గొల్ల కురుమలకు కేటాయించాలి సర్పంచ్ జెడ్పిటిసి ఎంపిటిసి గొల్ల కురుమలు అధిక సంఖ్యలో గ్రామాలలో గెలిపించుకోవాలి 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయంగా ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ రిజర్వేషన్స్ లో అవకాశాలు కల్పించా లి మండల కేంద్రాలలో కమిటీ హాలు నిర్మాణ స్థలముతో పాటు భవనాలు నిర్మించి ఇవ్వాలి మాంస విక్రయాలు సంతలు ఏర్పాటు చేయాలి జీవో నెంబర్ 559 జీవో నెంబర్ 1000 లను సవరించి ప్రతి గ్రామాన 5 ఎకరాల భూమి గొర్రెల మేతకు కేటాయించాలి ఫారెస్ట్ అధికారులు మేతకు అనుమతులు ఇవ్వాలి గొల్ల కురుమలు ప్రమాదవశాత్తు చనిపోతే బీమా 10 లక్షలు చెల్లించాలి ఈ కార్యక్రమంలో మంచాల రవీందర్ యాదవ్ సందవేని ప్రసాద్ యాదవ్ జంగ కొమురయ్య యాదవ్ గజ్జి ఐలయ్య మండే రాజు యాదవ్ బండి మల్లన్న యాదవ్ ఆవుల మల్లేష్ యాదవ్ కడారి రాయుడు నల్లంగి కొమురయ్య మర్రి వెంకట మల్లు జంగ తిరుపతి యాదవ్ నన్నవేని కొమురయ్య యాదవ్ బండ అనిల్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

• పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కడియం





**హనుమకొండ, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేలేరు మండలం పీచర, వాయిలికుంట తండా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, యువకులు సుమారు 60 మంది స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టులోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపెందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు అర్హులైన పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ఏకైక ద్యేయంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు. జనవరి 26నుండి అమలు కానున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందిస్తానని హామీ ఇచ్చారు. నేటి నుండి జరుగుతున్న గ్రామ సభలలో ప్రతీ ఒక్కరూ పాల్గొని నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా భాగస్వాములు కావాలని సూచించారు. వేలేరు మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసే నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని, అందుకు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి

• ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు: జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్



**జగిత్యాల, జనవరి 21 (పిసిడబ్ల్యూ న్యూస్):** విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని, రక రకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి, ప్రజలనుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి, వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారు. ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని ఎస్పీ తెలిపారు. ఎవరూ ముఖ్యంగా మనకు ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరు. మనల్ని నమ్మించి, మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి, మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే వారి పని.



మన ఆశ, అత్యాశ వారి ఆయుధాలు. కాబట్టి ఇలాంటి నేరాల పట్ల, మొబైల్ ఫోన్లను చూసే మనకు Facebook, వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్,లింక్స్, ఈమెయిల్, వెబ్సైటు,ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఈ కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగకండి, తొందరపడి బాధలను, నష్టాలను కొని తెచ్చుకోకండని అన్నారు. ఒక వేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చెయ్య కుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ, www.cybercrime.gov.in ద్వారా కానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో పిర్యాదు చేయాలని అన్నారు. సైబర్ నేరాల నివార ణ గురించి జిల్లాలో D4C డీఎస్పీ రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం పనిచేస్తుందని అన్నారు.

# మహారాణి యేసుబాయిగా రష్మిక.. స్టన్నింగ్ లుక్




భారతీయ చరిత్రలో మహారాజ శంభాజీ బోంస్లే వ్యక్తిత్వం, వీరోచిత గాధలు ప్రధాన అంశాలుగా హైలెట్ అయ్యాయి. ఈ నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని "చావా" అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ సినిమా ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ జీవిత కథను తెలుపుతోంది. అతని ధైర్యం, త్యాగం, దేశభక్తిని ఈ చిత్రంలో ప్రతిబింబించనున్నారు. ప్రముఖ నటుడు విక్కీ కౌశల్ శంభాజీ పాత్రలో నటిస్తుండగా, అక్షయే ఖన్నా కీలక పాత్రలో కనిపించబోతున్నారు. దినేష్ విజన్ నిర్మాణంలో మ్యాడ్ డాక్ ఫిల్మ్స్ బ్యానర్ పై ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ చిత్ర ట్రైలర్ జనవరి 12న విడుదల కానుండగా, సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. హిస్టారికల్ డ్రామాలో ఉన్న డిటైలింగ్, గ్రాండియర్ విజువల్స్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని మేకర్స్ అంటున్నారు. రెహమాన్ సంగీతం ఈ సినిమాకు మరింత హైలైట్‌గా నిలవనుంది. ఇక శంభాజీ జీవితంలో అతని భార్య యేసుబాయి పాత్రకు ఎంత ప్రాధాన్యం ఉందో సినిమా ద్వారా ఆవిష్కరించనున్నారు. ఇటీవల కాలంలో రష్మిక మందన్న వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతోంది. పుష్ప 2 లో ఆమె నటన ప్రేక్షకులను ఉర్రూతలూగించగా, ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 1800 కోట్ల భారీ వసూళ్లను సాధించింది. ఇప్పుడు చావాలో ఆమె పాత్ర కూడా చిత్రానికి ప్రాణం పోసేలా ఉంటుందని చెబుతున్నారు.
హిస్టారికల్ డ్రామాలో నటించడం రష్మికకు కొత్త అనుభవం. ఆమె అందించిన నటన, హావభావాలు సినిమా బలాన్ని మరింత పెంచుతాయని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. యేసుబాయి పాత్రలో రష్మిక మందన్న కొత్తగా నిలుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటీవల విడుదల చేసిన పోస్టర్ లో ఆమె లుక్ అందర్నీ ఆకట్టుకుంది. రాజసంగా అలంకరించిన ఆమెను చూస్తుంటే, ఒక మహారాణి ఆత్మవిశ్వాసం, సంస్కారం స్పష్టంగా ప్రతిఫలించింది. ఆమె ధరించిన దుస్తులు, ఆభరణాలు హిస్టారికల్ అక్షరాల్లో వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉన్నాయి. ఆ పోస్టర్ చూసిన వెంటనే యేసుబాయి పాత్రపై ప్రేక్షకులలో ఒక కొత్త ఆసక్తి పెరిగింది. చావా సినిమా చరిత్రలో కీలకమైన పాత్రలతో ప్రేక్షకుల మనసులు గెలుచుకునేందుకు సిద్ధంగా ఉందని అనిపిస్తోంది. ఈ సినిమా విజువల్స్, కథ, రష్మిక పాత్ర చిత్రణ ప్రేక్షకులను ఉర్రూతలూగించనుంది. రష్మిక తన పాత్రకు ఏ విధంగా ప్రాణం పోస్తుందో, ఆమె నటన ఈ సినిమా విజయానికి ఎంత పెద్ద శక్తిని అందిస్తుందో చూడాలి. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా, హిస్టారికల్ డ్రామాలలో ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

# ఆసుపత్రి నుంచి సైఫ్ అలీఖాన్ డిశ్చార్జ్



కత్తిపోట్లకు గురైన బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ముంబయి లీలావతి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. కాసేపటి క్రితం ఆయన ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిపోయారు. కాగా, ఈ నెల 16న బాంద్రాలోని సైఫ్ నివాసంలో దుండగుడు కత్తితో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సైఫ్ ఇంట్లో దొంగతనానికి ప్రయత్నించిన ఆగంతుకుడు ఆయనపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచాడు. దీంతో ఐదు రోజుల పాటు లీలావతి ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందారు. సైఫ్ కోలుకోవడంతో ఈరోజు ఆయనను వైద్యులు డిశ్చార్జ్ చేశారు.
ఇక సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన నిందితుడిని ముంబయి పోలీసులు ఆదివారం నాడు థానేలో అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు బంగ్లాదేశ్‌కు చెందిన షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్‌గా పోలీసులు గుర్తించారు. అయితే, అతడు తన పేరు మార్చుకుని, అక్రమంగా ఇండియాలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం నాడు అధికారులు సైఫ్ నివాసాన్ని సందర్శించి క్రైమ్ సీన్‌ను రీక్రియేట్ చేశారు.

# నేరుగా ఓటీటీకి వచ్చేస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్!

ఓటీటీ ఆడియన్స్‌ను పలకరించడానికి ఇప్పుడు మరో సస్పెన్స్ థ్రిల్లర్ రెడీ అవుతోంది. ఆ సినిమా పేరే 'వైఫ్ ఆఫ్'. రాహుల్ తమడ-సాయిదీప్ రెడ్డి నిర్మించిన ఈ సినిమాకి భాను దర్శకత్వం వహించాడు. థియేటర్లలోనే ఈ సినిమాను విడుదల చేయాలనుకున్నారు. కానీ చివరి నిమిషంలో ఓటీటీకి వదులుతున్నారు. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను 'ఈటీవీ విన్' సొంతం చేసుకుంది. నేరుగా ఈటీవీ విన్ నుంచి ప్రేక్షకులను ఈ సినిమా పలకరించనుంది. ఈ నెల 23వ తేదీ నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ మొదలవుతుంది. ఈ విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ, అందుకు సంబంధించిన పోస్టర్ ను వదిలారు. దివ్యశ్రీ- అభినవ్ మణికంఠ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాలో... నిఖిల్, సాయిశ్వేత, వీర్, కిరణ్ ఇతర పాత్రలలో కనిపించనున్నారు. కథ విషయానికి వస్తే... 'అవని' తన బావకి మనసిస్తుంది. అతనితో తన జీవితం అందంగా సాగిపోతుందని భావిస్తుంది. అయితే వివాహమైన దగ్గర నుంచి అతను అవనిని హింసిస్తూ ఉంటాడు. అతని ఆగడాలు అంతకంతకూ శృతిమించిపోతూ ఉంటాయి. అప్పుడు అవని ఏం చేస్తుంది? ఆ తరువాత ఏం జరుగుతుంది? అనేది కథ.




# బాలయ్య తో తాండవం కృష్ణానదిలోనే ప్లాన్ ?



నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ తాడవం శర వేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న సంగతి తెలిసిందే. డాకు మహారాజ్% రిలీజ్ తో సంబంధం లేకుండా బాలయ్య తాండవాన్ని పట్టాలెక్కించి బిజీ అయ్యారు. ఇప్పటికే తొలి షెడ్యూల్ కూడా పూర్తయింది. ఆర్ ఎఫ్ సీలో బాలయ్య సహా ప్రధాన తారాగణంపై కీలక యాక్షన్ వేశాలు చిత్రీకరించారు. అటుపై రెండవ షెడ్యూల్ కూడా హైదరాబాద్ లోనే పట్టా లెక్కించారు. దీనిలో భాగంగా బాలయ్య పై కొన్ని సోలో సన్నివేశాలు చిత్రీకరించారు. తాజాగా తదుపరి షెడ్యూల్ కి బోయపాటి రంగం సిద్ధం చేస్తున్నారు. దీనిలో భాగంగా బోయపాటి అండ్ కో లోకేషన్ల వేటలో పడింది. ఈ షెడ్యూల్ లో కొన్ని కీలక సన్నివేశాలను కృష్ణాజిల్లా పరివాహక ప్రాంతంలో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో పర్యటించి అక్కడ లోకేషన్లను చూసారు. నందిగామ నియోజక వర్గం చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామం వద్ద కృష్ణానదీ ప్రాంతాన్ని పరిశీలించారు. సెలయేరు..కొండగుట్టలతో నిండియన ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం. ఆ ప్రాంతంలో సమీప విలేజ్ అన్ని ఎంతో సహజసిద్ధంగా ఏర్పడ్డాయి. బోయపాటితో పాటు ఆర్ట్ విభాగానికి సంబంధించిన వారు ఉన్నారు. అంతా ఒకే అనుకుంటే గనుక తదుపరి షెడ్యూల్ ఇక్కడే మొదలవుతుందని తెలుస్తోంది. సరిగ్గా కృష్ణానది మధ్యలో బోయపాటి భారీ యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఇలాంటి ప్రదేశాల్లో యాక్షన్ సన్నివేశాల్ని తీర్చి దిద్దడంలో బోయపాటి స్పెషలిస్ట్. అలాంటి సన్నివేశాలతో అభిమానుల్లో ఊపు తేవడం అన్నది బోయపాటి ప్రత్యేకత. జయజానకి నాయకలోనూ హీరో సాయి శ్రీనివాస్ తో కృష్ణానదీ ప్రాంతంలోనే ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించి సినిమాకి హైలైట్ గా చేసిన సంగతి తెలిసిందే. అలాంటిది బాలయ్య తో యాక్షన సీన్ అంటే మామూలుగా ఉంటుందా.

# అనుపమ కెరీర్ మళ్లీ రివర్స్ అవుతోందా?

మాలీవుడ్ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ పుల్ స్వింగ్ లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. కెరీర్ ముగిసింది అనుకుంటోన్న సమయంలో 'రౌడీ బోయ్స్' తో ఒక్కసారిగా ఫేమస్ అయింది. ఇండస్ట్రీలో మడి కట్టుకుని కూర్చుం టే పనవ్వదని భావించిన అమ్మడు తనలో సిసలైన నటిని తట్టి లేపి సంచలమైంది. అప్పటి నుంచి మాలీవుడ్ అందానికి తిరుగులేదు. గత ఏడాది 'టిల్లు స్క్వేర్' తో గ్రాండ్ సక్సెస్ అందుకుంది. ఆ సినిమా వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. అయితే ఈ సక్సెస్ టాలీవుడ్ కంటే ఇతర భాషల్లోనే ఎక్కువగా అవకాశాలు తెచ్చి పెట్టినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం అమ్మడి లైనప్ చూస్తే తెలుగు కంటే మాలీవుడ్, కోలీవుడ్ లోనే ఎక్కువగా సినిమాలు చేస్తోంది. తెలుగులో 'పరదా'లో నటిస్తోంది. ఇది లేడీ ఓరియేంటెడ్ చిత్రం. ఈ సినిమా సక్సెస్ అయితే గనుక అనుపమ కెరీర్ మరో కొత్త టర్నింగ్ తీసుకుంటుంది. సోలో నాయికగా మరిన్ని అవకాశాలు అందు కోవడానికి ఛాన్స్ ఉంది. ఇక మాలీవుడ్ లో మూడు సినిమాలు...కోలీవుడ్ లో మూడు సినిమాలు ఏక కాలంలో చేస్తూ బిజీగా ఉంది. ఇవన్నీ ఇదే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. వాటి విజయాలు అనుపమ కెరీర్ని ఆయా పరిశ్రమల్లో మరింత స్ట్రాంగ్ చేసే అవకాశం ఉంది. అయితే వచ్చిన చిక్కేంటి? అంటే అమ్మడు టాలీవుడ్ లో సూపర్ హీరోయిన్ గా వెలిగిపోవాలని కలలు కంటోంది. ఇతర భాషల తరహాలో తెలుగులో మాత్రం బిజీ అవ్వడం లేదు. రెండు..మూడు సినిమాలు చేయడం మినహా కంటున్యూగా కమిట్ అవ్వలేకపోతుంది. 2024లో 'టిల్లుస్క్వేర్' చేసింది. అంతకు ముందు ఏడాది ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి. 'టిల్లు స్క్వేర్' తర్వాత వరుసగా తెలుగు సినిమాలకు సైన్ చేస్తుంది అనుకుంటే? అందకు భిన్నంగా ఇతర భాషల్లో బిజీ అయింది. ఎక్కడైనా నటి బిజీగా ఉంటే సంతోషించే అభిమానులెంతో మంది.




# జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ కమిషనరేట్ లో మాధవీలత ఫిర్యాదు



టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ పోలీసులకు సినీ నటి మాధవీలత ఫిర్యాదు చేశారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్ కు వెళ్లిన ఆమె... జేసీపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ... జేసీ ప్రభాకర్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలతో తాను ఎంతో ఆవేదనకు గురయ్యానని చెప్పారు. సినిమా హీరోయిన్లు, మహిళలపై అసభ్యకరంగా మాట్లాడి... ఆ తర్వాత క్షమాపణ చెబితే సరిపోతుందా? అని ప్రశ్నించారు. జేసీ వ్యవహరించిన తీరుతో తన కుటుంబ సభ్యులు కూడా భయాందోళనకు గురవుతున్నారని చెప్పారు. సీనియర్ రాజకీయ నాయకుడైన జేసీ ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు.

అసలేం జరిగిందంటే..?

న్యూ ఇయర్ సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి తాడిపత్రిలోని జేసీ పార్క్ లో పట్టణంలోని మహిళల కోసం ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో మహిళల కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్ కు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మహిళలు హాజరుకావద్దని చెబుతూ మాధవీలత సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్ చేసింది. జేసీ పార్క్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుంటాయని... మహిళలు అక్కడకు వెళ్లవద్దని సూచించింది. దీంతో, ఆమెపై జేసీ విరుచుకుపడ్డారు. మాధవీలతను ఒక ప్రాస్టిట్యూట్ అని సంబోధించారు. ఆ తర్వాత తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పారు.